ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివా . 19 4-64

స్వీయ చరిత్రనుండి కొన్ని ఘట్టాలు

గడచిన రోజులు

(గత వారం తెరువాయి)

(6)

మేము ప్రవేశించేటప్పటికి క్వారంటైనులో చెన్నిస్‌కోర్టులేదు. క్యారమ్ బోర్డులూ, చదరంగం వుండేవి. ఆరు బయట్ల వాలీబాల్, బాడ్మింటన్, రింగ్ టెన్నిస్ ఆడుకోడానికి సౌకర్యాలుండేవి. వాటిని భాసాసుబ్బారావూ, ఎస్. ఎస్. వరదాచారీ ఎక్కువగా ఆడేవారు. తర్వాత చెన్నిస్ కోర్టు కావాలని కోరాము. అలా కోరినవాళ్ళకు నాయకుడు వడ్లమన్నాటి దామోదరరావు గారు. ఏలూరు వ్యాన్తవ్యుడైన కీ. శే. రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారి అల్లుడాయన. దామోదరరావు గారికి చెన్నిస్ అంటే అమితప్రీతి. చెన్నిస్ కోర్టును జైలు అధికారులు ఏర్పాటు చేశారు. బ్యాటులూ, బంతులూమాత్రం దామోదరరావుగారు తన ఇంటి నుండి తెప్పించారు. యుద్ధకాలం అవడంచేత అప్పటిలో చెన్నిస్ బంతులు ఖరీదుగా వుండేవి.

ఆటలో మా అందరికీ ఉత్సాహం బ్రహ్మాండంగా వుండేదికాని నైపుణ్యం ఎంతవుండేదిఅంటే అది వేరే విషయం ఉమ్మళాలం మొదలుకొని రాత్రి చీకటి పడేవరకూ ఇంచుమించు నిర్విరామంగా ఆట జరుగుతూవుండేది. చీకటి దట్టమైతే ఇక బంతి కనిపించక పోతే అప్పుడు తప్పనిసరిగా ఆపేసేవాళ్ళం. ఇక ఆట సున్నితంగురించి రెండు ముక్కలు. బంతుల పైపొరలు ఊడిపోయేవి. బ్యాటులు పడలిపోయేవి అటగాళ్ల లోపల ముఖ్యంగా శ్రీ నాగప్ప, శ్రీ పి. బాలి వాలీబాల్ గారభమ పేర్కొనాలి. నేమా ప్రకాశ్ బాలీ విద్యవారు. ఉస్తాద్ జీ అందరం ఆడేవాళ్ళం గాని వాగన్ బాలిరెడ్డి మాత్రం విసుగూ విరామం లేకుండా ఆటలో నిమగ్నమయేవారు. బాలిరెడ్డి బంతి కొడితే ఆ దెబ్బకి జైలు ఆవరణ బాట ఎగిరిపోయేది

వాలీబాల్ మొదలు పెట్టిన రోజున ఒక సంఘటన జరిగింది. 'నెట్'కు ముందర నేను నించున్నాను. బంతి వచ్చే వరికి అవతలకు కొట్టేటుకాని గిర్రున తిరిగి తాలు మెలికపడి పడిపోయాను. ఆ దెబ్బతో కాలుదెబ్బకి పక్షం రోజులు పక్కమీద నుండి లేవలేక పోయాను. జాగ్రపడితే పడ్డానుగాని దానివల్ల "గిర్ పడామోర్ ఆయా" అనేహిందీపదాన్ని నేర్చుకోగలిగాను.

వైజ్ఞానిక వ్యాసంగాలు

ఇవన్నీ వ్రాస్తూవుంటే మేము కేవలం ఆహారవిహారాలతోనే కాలంపుచ్చామని పొరకులు అపోహపడవచ్చు. అది నిజంకాదు. అవన్నీ చేస్తూనే ఇతర భాషల అధ్యయనం, రాజకీయసిద్ధాంత చర్చలు. నాటక సంగీతాది సాంస్కృతిక కలాపాలూ, వాటి పట్ల కూడా శ్రద్ధ చూపేవాళ్ళం.

ఉదయం ఫలహారాల అనంతరం హిందీ అధ్యయన తరగతు లుండేవి. వాటిని మోటూరి సత్యనారాయణ గారు (గురూజీ) నిర్వహించేవారు. పాఠాలు ముచ్చటగా, ఆకర్షణీయంగా చెప్పేవారాయన. "హిందీ క్లాసులో చాలా మంది ఉండేవాళ్ళం. శ్రద్ధగా చదవడానికి ప్రయత్నించేవాళ్ళం కూడా.

"సారాజహాంసే అచ్ఛా హిందుస్థాన్ హమారా" అనే ఇక్బాల్ జాతీయ గీతంతో అధ్యయనం ప్రారంభించాం. కొద్దికాలంలోనే హిందీలో ఉపన్యాసాలు ఇవ్వగలిగే స్థాయికి గురూజీ మమ్మల్ని తీసుకు రాగలిగారు. తప్పో, ఒప్పో అటుంచుదాం. మొత్తంమీద ఘాటీగా మాట్లాడేవాళ్ళం. మేము అలవర్చుకున్న హిందీ పరిజ్ఞానం ఏపాటిదైనా అది గురూజీ ప్రసాదమే.

హిందీకాక ఉర్దూ తరగతులు వేరే వుండేవి కోయంబత్తూరు కార్మికనాయకుడు మహమ్మద్ అబ్దుల్ రహీమ్ వాటిని నిర్వహించేవాడు, ఆయనను "ఉస్తాద్ జీ" అని పిలిచేవాళ్ళం ఈనాటికి కూడా ఆయన ఎక్కడైనా తారసిల్లితే "నేను ఉస్తాద్ జీని-గుర్తుందా?" అని సగర్వంగా అడుగుతారు. జైలు జీవితం గడచి పదిహేను వరహాలేళ్లు అయిన తర్వాత ఆ మధ్య హైదరాబాద్‌లో ఆయన కంఠం టెలిఫోన్ మీద వినిపించే వరకూ నేను చకితుణ్ణయినాను. పట్టలేని ఆనందమేదో కలిగింది " డాక్టర్ : నేను గుర్తున్నానా? ఉస్తాద్ జీని-" అన్నాడు కెంటనే కిలుసుకునేవరకూ మాకలోచన లేదు. ఆయన్ను చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లయింది రహీమ్‌గారు తెలుగులోకూడా చక్కగా ధారాళంగా మాట్లాడుతారు. ఆయన అవడానికి తమిళముస్లిమ్. కాని కోయంబత్తూరు నివాసులకు తెలుగు రావడంలో అబ్బురంలేదు. కోయంబత్తూరు మిల్లు కార్మికులు నాలుగింట మూడుపాళ్లు తెలుగు నాయుళ్లు. కొన్ని శతాబ్దాల క్రితం తెలుగు సీమ నుండి తమిళ ప్రాంతానికి వలసవెళ్ళిన కమ్మ కులస్థులే నేడు కోయంబత్తూరులో నాయుళ్లుగా వ్యవహరింపబడుతున్నారు. అందు చేత కార్మిక సభలలో ఉపయోగించే భాష తెలుగే "ఉస్తాద్ జీరహీమ్" కార్యదీక్షా పరులు. తీవ్ర కాంగ్రెస్‌వాది. ఇటీవలి వరకూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ సభ్యులుగా వుండేవారు. శ్రీ కామరాజ్ నాడార్‌కు చాలా సన్నిహితులు.

అప్పుడు మాతోఉన్న ముస్లిమ్ సోదరులలో ముఖ్యులు రహిమ్‌గారు, ఉమిదుల్లాసాహేబ్, (ఇప్పుడు కీర్తిశేషులు) సత్తార్ సాహేబ్, అప్పటిలో ఉమిదుల్లా సాహేబ్ తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ ఉపాధ్యక్షులుగా వుండేవారు ఎప్పుడూ చిరునవ్వుతో హుషారుగా కబుర్లు చెప్పడం ఆయన ప్రత్యేకత. ఇక సత్తార్ "సాహేబ్ సంగీతం కూడా పాడేవారు. పొహబేపొహబే కట్టబొమ్మ" అంటూ వీర గీతాలుపాడి అందరినీ రంజింపజేసేవాడు. వీరపాండ్య కట్టబ్రహ్మనగురించి నేను మొదటివిన్నది సత్తార్ సాహేబ్ పాటలద్వారానే. "కట్టబ్రహ్మన" తెలుగువాడే అంటారు. అటువంటి

డాక్టర్
పి తిరుమలరావు

స్వాతంత్ర్యయోధులకు తెలుగు వాడనీ తమిళుడనీ గిరులు గీయడం అసందర్భమనిపిస్తుంది.

సరేకథాగమనానికి వద్దాం. హిందీ తరగతుల తర్వాత ఉర్దూ పాఠాలు జరిగేవి. ఆతరమాలతో మొదలు పెట్టి మూడవ తరగతి వరకూ వచ్చాము ఆ దిమ్మట్ట క్వారంటైనునుండి లోపలి జైలుకి ఫిరాయించబడేవరకి అక్కడితో ఉర్దూ అధ్యయనానికి అంతరాయం కలిగింది.

రోజూ సాయంత్రాలు ప్రార్థనా సమావేశాలుండేవి. గాంధీజీ ప్రియతమగీతం "వైష్ణవజనతో" గానం చేసే వాళ్ళం. దానితోపాటు ఖురాన్ పఠనం జైలిలో పఠనం వుండేవి ఆ వేళకాక భారత భాగవత రామాయణాది పురాణ కాలక్షేపాలు. తమిళంలో తిరుక్కురళ్ పఠనం మొదలైనవి కూడా వుండేవి.

* * *

క్వారంటైను కార్యక్రమం ఆ విధంగా వుండేది. అన్ని విషయాలూ సజావుగా పున్నందువల్లనే కొన్ని ప్రత్యేక సమస్యలుత్పన్నమయ్యేవి. సమృద్ధిగా ఆహారం వుండి అందులోనూ అది బలమైనదై దానికి తగిన దేహ పరిశ్రమలేకపోతే ఒళ్ళు పెరిగిపోతుంది. ఆ సమస్య కొందరికి ఎదురైంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చినవాళ్లు యువకుడుగాని. నడివయస్సుడుగాని మా జైలు భోజనం వల్ల బలిసిపోయి బరువు పెంచుకున్నారు. వచ్చిన కొద్ది నెలలలోనే వది పౌనులు మొదలు నలభై పౌనులవరకూ పెరిగిన వారున్నారు. బాధాకర మేమిటంటే వాళ్ళలో చాలామంది కుటుంబాలకు ఇళ్ళదగ్గర గడవడం కష్టంగా వుండేది. ఆటువంటి కుటుంబాలవాళ్ళు విళ్ళకు ఉత్తరాలు వ్రాసే తాము పడే అష్ట కష్టాలూ వర్ణించేవారు. ఇక్కడ నుండి వీళ్ళుఇళ్ళకువ్రాస్తే ఉత్తరాలు మాత్రం అందుకు భిన్నంగా వుండేవి. జైలులో తాము సుఖంగా నేవున్నామని,ఆరోగ్యం బాగుందనీ, భోజనం తృప్తికరంగా వుందనీ తెలుపుతూ టిఫిన్లూ, భోజనాల గురించి విపులంగా వర్ణించేవారు. ముష్టైనలభై పౌన్లు ఎలా పెరిగారో అదీ వ్రాసేవారు. అలాంటి ఉత్తరాలు చదివితే అక్కడ ఇళ్ళల్లోవున్న కుటుంబాల వాళ్ళకు మరింత బాధాకరంగా వుండేదట. అక్కడ కుటుంబాలకు పస్తులు! ఇక్కడవీళ్ళకు మృష్టాన్నాలు. అదొక విచిత్రస్థితి.

లోకజ్ఞానం లోపించడంవల్ల, అమాయకత్వంవల్లా. వీళ్లు అలాంటి ఉత్తరాలువాసి తమ కుటుంబాలకూ క్లేశం కలిగించడమే కాకుండా మరికొన్ని అనర్థాలు తెచ్చిపెట్టారు. జైలు నుండి ఈ రాజకీయఖైదీలువ్రాసే ఉత్తరాలను పోలీసువాళ్ళు 'సెన్సార్' చేస్తుందనేది అందరికీ తెలిసిందే. తద్వారా గవర్నమెంటువారికి ఇలాంటి లేఖాంశాలన్నీ తెలిసేవి. కొద్ది మాసాలైన తర్వాత బయటి ప్రపంచంలో ఒక ఆందోళన రేగింది. ఖైదీల సౌకర్యాల గురించి పత్రికలలో విమర్శలువచ్చాయి. ఆ విమర్శలకు జవాబు చెప్పడానికి ఈ ఉత్తరాలు బ్రిటిష్ గవర్నమెంటుకి లోపల ఉపకరించాయి. ఖైదీలను ఎంత జాగ్రత్తగా చూస్తున్నారో ఎంతచక్కటి భోజనంపెట్టి ఆదరిస్తున్నారో- ఋజువుతోనవో ప్రచారం చెయ్యడం కోసం ఈ ఉత్తరాలలోని సారాంశాలను ప్రకటించేవారు. ఖైదీల ఉత్తరాలే సాక్ష్యమిస్తున్నప్పుడు విమర్శలు అర్థరహితమైనవని తేలిపోతాయికదా! బ్రిటిష్ వాళ్ళకు తమ ఔచిత్యాన్ని చాటిచెప్పడానికి మంచి అవకాశం దొరికింది ఇలాంటి అనుకోని పరిణామం ఎదురయేసరికి జైలులో మాకు బాధ కలిగింది. మాలోని పెద్దలు అంతటితో మేల్కొని అందరినీసమావేశ పరచి అందరికీ అర్థమయేటట్లు పరిస్థితులు వివరించారు. అలాటి ఉత్తరాలు వ్రాయడం ఎంత అవర్థదాయకమో, బ్రిటిష్ వారి ప్రచారానికి అవి ఎలా ఉపకరిస్తున్నాయో తేటతెల్లంగా వివరించారు. అలాంటి ఉత్తరాలు వ్రాసే అలవాటు అప్పటినుండీ చాలావరకు తగ్గింది.

జైలు నుండి ఉత్తరాలు వ్రాసేటప్పుడు జాగ్రత్తగా వుండాలి మరి కష్టాలు పడుతున్నామని వ్రాస్తే 'సెన్సార్' వాళ్లు ఆ భాగాలకు మసి పూసి వంపుతారు. తీవ్రంగా విమర్శిస్తే ఉత్తరాలు అసలు పంపించరు మరీ అనుకూలంగా వ్రాస్తే తమ ప్రచారంకోసం వినియోగించుకుంటారు. అప్పటి విప్లవ దినాలలో మరొక ఇబ్బంది వుండేది. మేము ఎవరికి ఉత్తరాలు వ్రాసేవాళ్ళమో ఆ చిరునామాదారుల మీద నిఘావుంచి వెంటాడేవారు. వాళ్ళద్వారా కొత్త సంగతులు రాబట్టడానికి ప్రయత్నించేవారు.

మాడిటెనన్ మొదటి రోజులలో మమ్మల్ని బంధుమిత్రులు కలుసుకోడానికి అనుమతి నిరాకరించే వారు అందుకు పరిహారంగా వారంలో నాలుగు ఉత్తరాలు వ్రాయడానికి మాకు అనుమతి నిచ్చేవారు. పెద్ద శాపు లాగితం నిండా వ్రాయవచ్చు వారానికినాలుగు సార్లు శాపులకోర్డి ఉత్తరాలు వ్రాయాలంటే ఎవరికి ఓపిక వుంటుంది! ఎన్నని వ్రాస్తాం ? ఎవరికని వ్రాస్తాం? ప్రణయజీవితం కొత్తగా ప్రారంభించిన వారికి ఆ ఉత్సాహం వుంటుందేమో !

అంతేగాక అటూ ఇటూ బట్వాడా

(మిగతా 4వ పేజీలో)



విశాఖపట్నంలో ఐ. యన్. యన్. సర్కార్స్ నౌక నావికుల శిక్షణా శిబిరంలో యువనావికులు శిక్షణ పొందుతున్న దృశ్యం

నౌకలూ, కథా, వైఫియతా

నౌకలకు పేరు పెట్టడం తేలిక పని అని చాలా మంది అనుకోవడం సహజం. మన నౌకాశ్రయంలోనే గాక ప్రపంచదేశాల నౌకాదళాలలో సైతం నౌకలకు పేరు పెట్టేముందు ఎంతో పరిశోధన, అనేక విషయాలు పరిశీలన జరుగుతుందని తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగకమానదు.

నౌకకూ, నౌకమీద పనిచేసే సిబ్బందికీ మధ్య సన్నిహిత సంబంధ ముండడమే యిందుకు కారణం. నౌక మీద పనిచేసే సిబ్బందికి ఆ నౌకే సర్వస్వం. ఆ నౌకవారికి గర్వకారణం. ఆ నౌక పేరు వారికి సర్వదా ఉత్తేజాన్నిస్తూ వుంటుంది.

ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఒక నౌక కాలక్రమేణా శిథిలమై,దాని స్థానంలో కొత్త నౌకను ప్రవేశ పెట్టవలసి వచ్చినప్పుడు, కొత్త నౌకకు ఆ పాత నౌక పేరే పెడుతూ వుండడం సాంప్రదాయం మనం మన బిడ్డలకు తాత, ముత్తాతల పేర్లు పెడుతున్నట్లుగానే ఈ విధంగా పాత నౌక పేరు ప్రతిష్ఠలు ఈ కొత్త నౌక సంతరించుకుంటూ వుంటుంది. ఆ నౌక చిరోచిత చరిత్ర నౌకా సిబ్బందికి గర్వకారణం.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతనే భారత నౌకాదళం అధునిక పద్ధతులలో రూపొందించబడింది. తిర్చి దిద్దబడింది. నౌకాదళం దినదినాభివృద్ధి చెందుతూవచ్చింది. ఎన్నో కొత్త నౌకల వచ్చాయి. సుసంపన్నమైన మన దేశ వారసత్వాన్ని దృష్టిలో వుంచుకుంటూ వాటికి నామకరణంచేయవలసివుంది. ఒకే తరగతికి చెందిన నౌకలకు ఒకే అక్షరంతో ప్రారంభమయ్యే పేర్లుగానీ, లేదా ఒకేపద్ధతి పేర్లనుగానీ పెట్టవలసివుంది. స్వాతంత్ర్యసిద్ధి అనంతరం మన నౌకాదళ నౌకలకు తగిన పేర్లు పెట్టేందుకూ, చిహ్నాలూ ఆదర్శాలూ నిర్దేశించేందుకూ ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించారు. యుద్ధ నౌకలపేర్లనూ, చిహ్నాలూ ఆదర్శాలనూ రాష్ట్రపతిఆమోదించవలసివుంది.

నామ నిర్దేశక సంఘంలో వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. పరిశోధన జరిపిన అనంతరం, యీ పేర్లూ, చిహ్నాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఆ సంఘానికి సంపబడతాయి.

భారత నౌకాదళ తొలి యుద్ధ నౌకకు భారత రాజధానిపేరిట ఢిల్లీఅని పేరు పెట్టారు. తరువాత యుద్ధనౌకకు మైసూరు అని పేరు పెట్టారు. అంటే యుద్ధ నౌకలకు వివిధరాష్ట్ర రాజధానుల పేర్లు పెట్టాలని నిర్ణయించారన్న మాట.

మన నౌకాదళ విధ్వంసక నౌకల పేర్లు 'ర' అనే అక్షరంతో ప్రారంభమవుతాయి. వాటిపేర్లివి: రాజపుట్, రంజిత్, రాణా, అలాగే, హంట్ తరగతి విధ్వంసక నౌకలకు ఇంగ్లీషులో 'జి' అనే అక్షరంతో ప్రారంభమయ్యే పేర్లు పెట్టారు. వాటిపేర్లివి: గోదావరి, గోమతి, గంగ. విమాన విధ్వంసక ఫ్రిగేట్ నౌకలకు దేశంలోని నదుల పేర్లు పెట్టారు: బ్రహ్మపుత్రా, బిత్వా, దియాస్ అని వాటిపేర్లు. వెనకటి విమాన విధ్వంసక ఫ్రిగేట్ నౌకలకు కృష్ణా, కావేరి అనే పేర్లు పెట్టారు.

జలాంతర్గామి విధ్వంసక నౌకలకు అయుధాలపేర్లుపెట్టారు. వాటి పేర్లివి: ఖుక్రీ, కృపాణ్, కుధాల్, త్రిశూర్, తల్‌వార్.

మందు గనులను ఏరివేసే నౌకలకు రేవులపేర్లు పెట్టారు. వీటిలో రెండు రకాలున్నాయి. మొదటిరకం నౌకలకు కాకినాడ, కార్వార్, కడలూర్, కన్ననూర్ అనీ, మరోరకం నౌకలకు జానీన్, భీమున పట్నం అనీ పేర్లు పెట్టారు. సర్వే నౌకకు ఐ. ఎన్. ఎస్. ఇన్వెస్టిగేటర్ అని పేరు పెట్టారు.

నౌకాదళానికిచెందిన విమానవాహక నౌకకు ఐ ఎన్. ఎస్. విక్రాంత్ అనిపేరు, జలాంతర్గాములకు చేపల పేర్లు పెడుతూ వుండడం అనవాయితీ. ఇంకా మన నౌకాదళం జలాంతర్గాములను ఖరీదు చేయవలసివుంది. వాటికి ఎలాంటి పేర్లు నిర్ణయించబడతాయో వేచి చూడవలసివుంది.

నౌకాదళ తీరస్థావరాలను కూడా నౌకలవలెనే పరిగణిస్తారు. అయితే, వారికి పేర్లు పెట్టేతీరు నౌకలకు పేరు పెట్టేతీరుకు కించిత్ భిన్నం. నౌకాయానాభివృద్ధికి ఘనమైన దోహదం కూర్చిన ప్రముఖవ్యక్తుల పేర్లు వాటికి పెడుతున్నారు. శివాజీఅనీ, అంగ్రేఅనీ కేరళలో చరిత్ర ప్రసిద్ధిగన్న నావిక కుటుంబం పేరిట కుంజాలిఅనీ యీ తీర స్థావరాలకు పేరు పెట్టారు.

అయితే, యీ సూత్రానికి కూడా కొన్ని మినహాయింపు లున్నాయి. న్యూఢిల్లీలోని నౌకాదళ స్థావరానికి ఇండియా అనీ, కొచ్చిన్‌లోని నౌకాదళ తీరస్థావరానికి ఆ ప్రాంతంలోని ఒక ద్వీపంపేరిట 'వెందుర్తి' అనీ నామకరణంచేశారు జామనగర్ లోని నౌకాదళ ఎలక్ట్రికల్ విద్యాసంస్థకు ఐ.ఎన్. ఎస్. వల్సురాఅనీ, విశాఖ పట్టణంలోని జాల నావికశిక్షణ సంస్థకు సర్కారు అని పేరుపెట్టారు. గోవాలో ఏర్పాటు చేసిన నౌకాదళం కొత్త స్థావరానికి గోవా ప్రాచీననామమైన గోమంటక్ అడమాన్‌దీవులలో నివసించే ముఖ్యమైన తెగపేరిట పోర్ట్ బ్లయర్ లోని నౌకా స్థావరానికి ఐ. ఎన్. ఎస్. జరావా అనీ పేరు పెట్టారు.

పేర్లను నిర్ణయించడంలో ఎంతశ్రద్ధ వహిస్తారో, వాటికి చిహ్నాలనూ, ఆశయాలనూ నిర్దేశించేటప్పుడు కూడా అంతే శ్రద్ధ వహిస్తారు. ఆ ఆశయ వాక్యాలు సంస్కృత భాషలోనే వుంటాయి.

విక్రాంత్ నౌకచిహ్నంలిట్లు. అమ్ములూను. మైసూరు రాష్ట్ర చిహ్నమైన రెండు తలలరాబందు ఐ ఎన్. ఎస్. మైసూరు నౌకాచిహ్నం. ఐ.ఎస్.ఎస్. ఢిల్లీ చిహ్నం ఏనుగు.

భారత నౌకాదళం పతాకంపై అశోక స్తంభంపైగల సింహాలూ, లంగరుగుర్తూ వుంటాయి.

పేరులో ఏముంది పెన్నిధి అనవచ్చు కొందరు బుద్ధిమంతులు. పేరుతోకూడా వుంది ఘనత. నౌకలోనేవుంటూ, నౌక మీద జీవితంలో హెచ్చుభాగాన్ని గడవవలసి వచ్చేవారికి ఫలానా నౌకమీదవుండే అదృష్టం మనకు కలిగిందికదా అనిగర్వం. అనిర్వచనీయమైన ఆనందానుభూతి. ఉత్తేజమూ లభిస్తాయి. అందుకే పేరులోనే సర్వమూవుంది అంటారు నావికులు.

నిద్రలో చదువు

ఉపాధ్యాయుని పని బాగు చేసే యంత్రాలు వచ్చిన యీ రోజుల్లో నిద్రలో చదువుకోవడం అనే విషయాన్ని గురించిగాని, పాఠశాలలోను కాలేజీ లెక్చర్ హాలులోను పెట్టే పరికరణ తరగతులను (హిప్నాటిక్ తరగతులను)గురించిగాని కొందరు ఏమోలే అన్నట్టు ఖుజాలు కదిలించవచ్చు. మరి కొందరు సందేహాలు అనవసరం అంటారు.

1940లో జారగాండ అనేచోట ఎ. యం. నియాడోవ్ అనే సోవియెట్ శాస్త్రజ్ఞుడు బహాన్‌పాన్‌లోన్ ఉపయుద్ధానంతరం దీనిపై చాలాదేశాలలో సమగ్రమయిన ప్రయోగాలుజరిగాయి. తరువాతే యీహిప్నోపెడిక్స్‌నుగురించి రెండు ధోరణులు ఏర్పడుతున్నాయి. ఒకటి సహజమైన నిద్రలో వుండగా విద్యనుబోధించడం రెండవది, హిప్నాటిజం పరోయంతో చదువునేర్పడం.

నిద్రలో నేర్చుకోవడం సులభం

ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థుల దృష్టిని ఆకర్షించడానికి ఎంతో శక్తిని వినియోగించవలసి వస్తుందనేది బహిరంగరహస్యమే.విద్యార్థికి ఆసక్తి కలగకపోతే అతని దృష్టి యితరశాఖాపోతుంది ఇదిపాఠ్యబోధనకు ఆటంకం వరుస్తుందని వేరే చెప్పనక్కరలేదు.

హిప్నోపెడిక్స్‌లో వున్న ఆకర్షణ ఏమిటంటే, విద్యార్థి యొక్క గ్రహణ శక్తి జాగారూపంలో. యీ పద్ధతి ద్వారా అతడు పాఠాలను అర్థం చేసుకోడానికి జ్ఞాపకముంచుకోడానికి ఎక్కువ శ్రమ పడనక్కరలేదు. అందుకే దీనిపై పాఠం కంఠస్థం చేయాలంటే హిప్నోపెడిక్స్ అమోఘమైన పద్ధతి.

ఉక్రెయిన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన భాషా పరిశోధక సంస్థ నుంచి ఆశాజనకమైన సమాచారం తెలిసింది. నిద్రలో ఉండగా వెడదు నూటికి 92 వంతుల సమాచారాన్ని గ్రహించగలదు.

(మిగతా 8వ పేజీలో)

వి. మిలాషెవిచ్

దేశాలను ప్రయోగించి చూశాడన్న విషయం మనం జ్ఞాపకం చేసుకోవడం అవసరం.నిద్రలో కూడా శరీరయంత్రం మాటలను గ్రహించగలదని తెలియజేయడానికి ఆయన బాబావు 200 మంది మనుష్యుల మీద ప్రయోగాలు చేశాడు ఆయనలేనిసర్వప్రపంచనిద్రలోకూడా పాఠాలు నేర్చే సమస్యను గురించిన శాస్త్రీయ పరిశోధనకు ప్రారంభం అని చెప్పాలి. ఆ పద్ధతిని హిప్నోపెడిక్స్ అంటారు.

లేప్‌రికార్డరువచ్చి యీ హిప్నోపెడిక్స్‌కి కొత్తఉరవడిని కలిగించింది.

జంట పరివర్తన

'సోర్యుయ్! ఎక్కువ మాట్లాడాకంటే చెంప పగిలిపోతుంది జాగ్రత్త !!" అంటూ విసురుగా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు భాస్కర్. సరోజ తనలో తాను కుమిలిపోయింది. భర్త తిట్లకు, దెబ్బలకు, కానీ వాటిని ఎవరాలకిస్తారు? ఎవరు వింటారు? తనేమీ అనకపోయినా, అనవసరమైన విషయంమీద కేకలేసి, తను జవాబివ్వకపోతే కొడ్తారుకూడా. తనేమీ తప్పు చేయకపోయినా భర్తచేతిలో దెబ్బలు తినవలసి వస్తుంది తన ఖర్మ అలాగుంది కాబోలు....దానికెవరు బాధ్యులు.... తనే బాధ్యురాలు. ఎప్పుడూ తనని చిరునవ్వుతో పలకరించినపాపానపోలేదుకదా ఆయన! తాను కాపురానికొచ్చి మూడేళ్ళయ్యింది. అప్పట్నుంచీ యిప్పటి వరకు కనీసం చిన్న చిరునవ్వును కూడా ఆయన్నుంచి పొందలేని అభాగ్యురాలు తను. ఇక జీవితాంతం తను ఈ నరకకూపంలో యిలా పడిచావాల్సిందేనా? తనకు యిక సుఖం లభించదా? తనేం చేసింది? ఏమి చేయకపోయినా తనమీద ఎందుకింత కక్ష?

ఇంతలో ఎవరో పిలిచినట్లు ధ్వని వినబడేసరికి ఆమె ఆలోచనలకు అంతరాయం కల్గింది. వెళ్ళి తలుపుతీసింది. ఎదురుగా భానుమూర్తి. చాలా మంచివాడు. మర్యాదా, సంస్కారం గలవాడు. సుగుణాలన్నీ మూర్తీభవించిన వ్యక్తి. దురలవాట్లకు దూరంగావుండే వ్యక్తి. తన భర్తతో యితనికి స్నేహం ఎల్లా అయ్యిందోకానీ....యితని గుణాలే తన భర్తలో మూర్తీభవించివుంటే వేరే స్వర్గంఎక్కడోవుందని పూహించుకోవడ మెందుకు? తనకు అన్నలాంటి వాడు భానుమూర్తి. చాలావరకు తన కష్టాలను నష్టాలకమీద తాలిగించే వ్యక్తి. అందగాడు. వివాహితుడు. అతణ్ణి చూసినప్పుడల్లా, చిన్నప్పుడే తాను కోల్పోయిన పెద్ద అన్నయ్య గుర్తుకువస్తుంటాడు. ఆ నొక్కులజుట్టు, తెల్లని పైజామా, ఆదేరంగు నిక్కులాల్చీ, మెర్క్యురీ కళ్ళతోడు, స్లిప్పర్స్ అచ్చం తన అన్నే. ఎప్పుడూ అలాగేవూహించుకుంటుంది తాను,

"ఏం సరూ! మళ్ళీ గొడవేమైనా జరిగించా?" అని మధురంగా లాలనగా అడిగాడు భానుమూర్తి.

సరోజ దుఃఖం పొంగిపొరలింది. అయినా అతికష్టంమీద అణచుకుంది. "ఏం చెప్పనన్నయ్యా! ఆయన ఎంతోదుష్టత్వం నా మీద అసహ్యపడుతున్నారు. నేనేమీ తప్పుచేయందే. అనవసరంగా తిడ్తారు. అంతటితో ఊరుకుంటే వయమే. కానీ, కొడ్తారు కూడా. కొట్టవద్దుకు కూడా నేనంతగా బాధపడను. కానీ, ఆయన మనసు అలా పాషాణంగా ఎందుకు మారిపోయిందా? అన్న దిగులు మాత్రమే నా మనసును మరింతగా బాధిస్తోంది, ఆయన ఆఫీసునుంచి రావడంతోటే రుసరుసలాడుతూ వస్తారు. బూట్లు విప్పుదామని కాళ్ళవద్ద కూర్చున్నానంకో, "ఏం నాకేం, చేతులు లేవనుకున్నావా?" అనుకుంటూ, అక్కణుంచి విసురుగా లేచి వెళ్ళిపోతారు. సరే! యిది మామూలే అనుకో,.... భోజనం దగ్గర అన్నం వడ్డించమంటారనుకో. అలాగే తూచి నట్లు వడ్డిస్తాను. అయినా కాపానికి ఒక మెతుకో, అరమెతుకో, పడకతప్పదు కదా! వెంటనే కస్సుమంటూ అక్కణుంచి, లేచి వెళ్ళిపోతారు. యిక యివ్వాళ. "ఏమండీ! రేపు సంక్రాంతి పండుగకదూ! నాకొకచీర, మీకొక సూట్ కొని తీసుకురండి"

కథానిక

అని సంప్రదింపుగా, బ్రతిమాలుకున్నట్లు అడిగితే "నీకు చీరె కావాలంటే యివిగో యిరవై రూపాయలు తీసుకో" అని విసిరి వాకిళ్ళారబోట్టి, నాకా హంగామాచేసి వెళ్లారు. అయన పరిస్థితి చూస్తే, కాకతాళీయగమ్యగోచరంలావుంది. సరే! నేను ఆ డబ్బును మళ్ళీ అయన టేబులో పెట్టాను. అయనకు విపరీతమైన కోపం వచ్చింది. తర్వాత నన్ను....నన్ను....." యిక చెప్పలేకపోయింది సరోజ ఆమె ముఖానికి అడ్డంగా చేతులు పెట్టుకొని, అప్పటివరకు తనలో గూడుకట్టుకొని వున్న కన్నీటిని ఆపలేక ఏడ్వడం మొదలెట్టింది. భానుమూర్తి కళ్ళు చెమర్చాయి. హృదయం చలించింది. "ఊరుకో మ్మా! ఊరుకో, ఓర్పు వహించాయండడమే. మొందితబాధ్యుల్లోంగరిదుఃఖానికగల శాంతం. ఆ ఒక్క విషయం గుర్తులోవుంచుకో. అతనిన్ను తిడ్తున్నప్పుడు, ఎదురు అతనిని నిందించకుండా వుండడమే ఉత్తమం. ఎదురు జవాబిస్తే, అతన్ని రెచ్చగొట్టినట్లవుతుంది. క్రమేణా అతనిలో మార్పు రాక మానదు. నాకు తోచినవిధంగా చెప్పి చూస్తాను. వస్తామరి!!" అంటూ బయల్దేరాడు భానుమూర్తి....

అప్పుడే యింటికివచ్చిన భానుమూర్తి. కాళ్ళజోళ్లువిప్పి. మంచినీళ్ళు పట్టుకురమ్మని, ఆజ్ఞాపించాడు. భార్య కమలకు. "తెచ్చు కొని త్రాగండి" అంటూ పమిట పర్దుకొని, విసురుగా వెళ్ళిపోయింది కనుచూస్తున్నట్లు. ఛీ....ఏం మనుషులు ఈ లోకంలో యిలాంటి వ్యక్తులు ఎందుకుంటారో అర్థంకాదు. భానుమూర్తి అహం దెబ్బతిన్నది. అంతర్యం తిగుపడింది. సరోజకు ఏవేవో శ్రీరంగనీతులు బోధిస్తున్నాడేకానీ, తన అంతరంగిక విషయాల్లో, యింటి విషయాల్లో తనే ఓడి పోతున్నాడుకానీ ఇంటగెలిచి రచ్చగెలువమన్నారు పెద్దలు. కానీ దానికి విరుద్ధంగా పెడదారిన నడుస్తున్నాడు. అయినా ఎందుకో కమలముఖం చూడగానే అతని కోపమంతా ఎక్కడికో రెక్కలు కట్టుకొని ఎగిరిపోతుంది. వెంటనే వెళ్ళి నీళ్లముంచుకొని త్రాగాడు. తప్పదుగామరి. "కమలా! యివ్వాళ కొత్త పిక్చరొచ్చింది వెళ్దామా" అన్నాడు భానుమూర్తి సానుభూతితో ఆమెవద్దకు సమీపిస్తూ. "దయచేసి మీరు వెళ్ళండి" అని అన్నది ముఖం చిట్లిస్తూ చిరుకోపంతో. "ఏంనాతో రాకూడదా?" అన్నాడు భానుమూర్తి తీవ్రంగా. "నేనురాను, నాకు పేరేమనుంది" అని విసురుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది. భానుమూర్తికి కమలను ఏమనాలో తోచలేదు. ఆ తుఫానికి, కుర్చీలో కూలబడి హృదయవేదనకు భరించలేక ముఖాన చేయి ఆన్చుకొని కళ్ళు మూసుకున్నాడు. కొన్ని క్షణాలు మౌనంగా గొల్లిపొయ్యాయి. ఇంతలో ఏదో గుర్తుకొచ్చి బజారు కెళ్ళి బయల్దేరాడు. అప్పటికి అక్కడికి వచ్చింది కమల. అతను వెళ్ళేదిక్కుగా చూస్తూ గాఢంగా నిట్టూర్చింది.

ఏకాంతంగా కూర్చొని ఆలోచిస్తున్నాడు భానుమూర్తి

గడచిన రోజులు

(శివ పేజీ తరువాయి)

అయే ఉత్తరాల వరంపర సిన్నార్ చెయ్యాలంటే పోలీసు వాళ్ళకుకూడా కష్టమే బోలెడంత శ్రమ మాకు వచ్చేది మేము నంపేవి ఉత్తరాలలో పోలీసువాళ్ళు ఆమోదించని వాక్యాలకు నల్లరంగు పూయబడేది. క్రమక్రమంగా ఈ మనిని తుడిచివేసే కిటుకులను మాలో కొందరు కనిపెట్టారు. "పనిపాటూ లేనివాడి బుర్ర దెయ్యాల కార్ఖానా" అనే ఆంగ్ల సామెత వుండనే వున్నదిగదా! అంచేత పోలీసు వాళ్ళ మనిషూత ప్రక్రియకు విరుగుడు కనిపెట్టడంలో మేము బోలెడంత కృషి చేసేవాళ్ళము. ఈ సంగతి తెలుసుకున్న పోలీసులు క్రొత్త పద్ధతులు అవలంబించేవారు. ఇదొకరకమైన తమాషా పోటీ మాకు సరదాగానే వుండేది కాని సెన్సారువాళ్ళకు మాత్రం చికాకు కలిగేది.

కాలక్షేపానికిమాకులోటుండేదికాదు. పాయంత్రాలు రేడియో వినే సౌకర్యం వుండేది బుద్ధిపుడితే అది వినేవాళ్ళం. అదిగాక బయటనుండి పుస్తకాలు తెప్పించుకోడానికి అనుమతినిచ్చేవారు వైజ్ఞానిక గ్రంథాలకు ఆసలే నిషేధం లేదు. నేను వైద్య గ్రంథాలు తెప్పించుకుని చదువుకునే వాడిని.

దేహ పరిశ్రమకోసం ఎవరికి తోచిన మార్గాలు వారు అవలంబిస్తూ వుండేవారు. ఉదయాన్నే లేచి నడిచేవారు కొందరూ. స్నానమూపూజావగైరాలు ముగించి సావకాశంగా నడకకు బయలు దేరేవారు కొందరూ, ఠంగేలూ. బిస్కీబూ తినేవారు మరికొందరూ, ఇలా రకరకాల వ్యక్తులుండేవారు. పద్ధతులు వేరైనా అందరి శాస్త్రయమూ ఒక్కటే! ఆరోగ్యాన్ని కాపాడుకోవడం. ఈ సందర్భంలో శ్రీ వాగప్పగురించి కొంచెం చెప్పాలి. ఆయనది ఉక్కు శరీరం. వరుగు లంకించుకుంటే రైలు ఇంజనువలె పరుగెత్తేవాడు. ఆతర్వాత గదిలోకి వచ్చి అప్పటికి పట్టిన చెమట చాలదన్నట్లు ఒక ముతక రుమ్మటి ఆపాదమస్తకం కప్పుకొని ఒక గురుస్తూ పడుకునేవారు. ఎందుకయ్యా అంటే "ఇంకా బాగా చెమట పట్టి లోపలవున్న మాలిన్యం అంతా పోవడానికి" అని సమాధానమిచ్చేవారు, ఆ పద్ధతి మాకుకోపలసిందని డాక్టర్ గా ఆయనకు సలహా ఇచ్చాను. ఏమైతేనేం శరీరకష్టం గట్టిగా చేసే వారిలో అప్పటిలో త్రిభాగస్వుఒకరు. సెన్నిన్ ఆడినా అంతే. తరువాత ఇదేగా అంత!

అపథ్యాహారులు

ఒక్క ప్రాణి వాళ్ళు. అపథ్యాహారులు. నమాజానికి గొల్లపూడి వీరాస్వామిశాస్త్రిగారు (స్వామి నీరాం) జాయకులు. ఆయన ముఖాలో ముఖ్యులు శ్రీ వేణి చలపతిగారు. మధ్య మధ్య కొద్దిరోజులు డాక్టర్ అమంచర్ల చలపతిరావుగారు కలిసేవారు కాని, మళ్ళీ మామూలువాళ్ళతో చేరేవారు. అపథ్యాహారులకు కావలసిన ఆహార సామగ్రి కూడా నమష్టి పదార్థాలమండే సరఫరా చేసేవారు.

అపథ్యాహారులు పాలూ, వెన్నా, పళ్ళూ, గోధుమపిండి, చక్కెర-వెన్నా కలిపినమిశ్రమం. చెరుకుపానకం, తేనే వచ్చికూరలూ వగైరా సేవిస్తూ వుండేవారు. ముఖ్యమైనవి మాత్రం పాలూ, పళ్ళూ! గొల్లపూడివారితో డాక్టర్ చలపతి "చక్కెర పదార్థాలు అనగా బియ్యం గోధుమ వగైరాలు బాగా వచనమైతేకాని అరగవు అంచేత అవి అట్టే మంచివికావు" అని వారించేవారు నీ రామ శాస్త్రి గారు. "అయితే మేమంతా బరువు తగ్గకుండా ఎలా ఆరోగ్యంగా వుండగలుగుతున్నాం?" అని సవాలు చేసేవారు. దానికి డాక్టర్ చలపతి "మీరు త్రాగే నీరున్నర, రెండునేర్ల పాలే అందుకు కారణం. అవి తీసేస్తే మీ బరువు తెలుస్తుంది. మీకు వస్తుతంవున్న ఆరోగ్యం వుండదు."అని జవాబు చెప్పేవారు.

పాలు ఎంత శ్రేష్ఠమైన ఆహారమో గాంధీజీ స్వీయ చరిత్రలో విశదీకరించారు. అయినే ఆవుపాలు మొదలైనవి విసర్జించి మేకపాలు ఎందుకు ఎన్నుకున్నారో అదీ వివరించారు మన దేశంలో పశువులను పాలవాళ్ళు పెట్టే బాధలు చూసి సహించలేక పాలు త్రాగడం మానివేశారు. దూడలకు పాలు వదలకుండా నాకు మాత్రంగా ఇచ్చి చివర కవి చనిపోతే చాటపెయ్యల సహాయంతో పశువులను దగాచెయ్యడం ఆయనకు బాధ కలిగించింది ఇలాంటి అన్యాయాలు ఆరుగుతున్నంతకాలం పశువులపాలు ముట్టనని శపథం చేశారు.

అటుతర్వాత కొంత కాలానికి గాంధీకి సుస్తీచేసి బలహీనులయారు. మందులు ఎలాగూ వాడరు. మాంసకృష్టులు అసలే ముట్టరు. కేవలం శాకాహారం మీద ఆరోగ్యం కోలుకోవడం ఎలా? ఆలోచనతో పైర్యులూ. ఆయుర్వేద పైర్యులూ. యునానీహకీములూ అందరూ ఆయనకు ఒకే సలహాచెప్పారు పాలు తీసుకోకతప్పదన్నారు లేకపోతే మృత్యు తప్పదన్నారు. మిత్రులందరూ ఒకటే చేశారు అన్నారు గాంధీజీ తన శపథాన్ని కొంత సడలించి మేక పాలు త్రాగడానికి ఒప్పుకున్నారు.అవి కూడా శ్రేష్ఠమైనవే కావడం చేత పైర్యులు సంతోషించారు ఆపాటి సడలింపు సహజం నియమం ఉల్లంఘనమేనని మొదట్లో కొంత మథన పడ్డారు.

ఉత్తర హిందూస్థానంలో మేకపాలే కాక గొర్రెపాలు, ఒంటెపాలు విరివిగా ఉపయోగించే ప్రాంతాలుచాలావున్నవి. రాజస్థానీయులు ఒంటెపాల పెరుగు చేసుకోవడమేకాక టీ కాఫీలలో కూడా అవేపాలు వాడుతారు. "గంగి గోవు పాలు గరిటెడైనను చాలు, కడివెడైన నేమి ఖరముపాలు" అన్న వేమన్నగారి సూక్తి అధునిక విజ్ఞానశాస్త్రముముందు నిలువదు. ఆ మాటకువస్తే చంటి పిల్లలకు ఆవుపాలకంటె గాడిదపాలు శ్రేష్ఠమని ఆధునిక విజ్ఞానం చెబుతున్నది. ఆవుపాలలోకన్న గాడిదపాలలో క్రొవ్వు పదార్థం తక్కువ వుంటుంది పైగా తల్లిపాలవలె తియ్యగా వుంటాయి సులభంగా జీర్ణమౌతాయి. పాలు ఏవైనా మనిషి ఆరోగ్యానికి మంచివి.

అమెరికాలో ఆవుపాల ఉత్పత్తి విపరీతం. వినియోగానికి మించిన ఉత్పత్తి జరుగటంవల్ల వాళ్ళు కడవలకొద్దీ పాలు పండులకు పోస్తారు. ఈరీత్యాచూస్తే ఎవరు ఎక్కువ ఘాతదయాపరులు! పండుల్ని సహితంపాలలో పెంచేవాళ్ళా? లేక దూడల్ని పాలులేక ఎండబెట్టి చంపి పశువులపాలు లాక్కునేవాళ్ళా? జిజ్ఞాసువులు లోతుగా ఆలోచిస్తే బాగుంటుంది.

ఆస్ట్రేలియావద్ద న్యూగినీ ద్వీపంలో నివసించే ఆదిమ జాతులవారిలో శిశు మరణాలు చాలా ఎక్కువ. పుట్టిన పిల్లలలో అధికభాగం చనిపోతూ వుంటారు. ఆ జాతివారికి పండులు ముఖ్యమైన సంపద. వాళ్ళ ఆర్థిక జీవితం పండుల మీద ఆధారపడి వుంది. అందువల్ల తల్లి చచ్చిన పండిపిల్లలకు నీళ్ళాడిన స్త్రీలు చనుబాలిచ్చి పెంచుతారు. ఒక ప్రక్క తన శిశువుకు పాలిస్తూ మరొక ప్రక్క పండి పిల్లకు పాలిచ్చే బాలెంతల దృశ్యాలు అక్కడ సర్వసామాన్యం.

ఫ్రాన్సు దేశంలో ఆవుపాలవాడకం ప్రారంభం కాకముందు తల్లి పాలులేని పిల్లలకు గాడిదపాలు పోసి పెంచేవారు. అలాంటి ఉదాహరణలు ఎన్నైనా ఇవ్వవచ్చు.

ఇంతకూ అపథ్యాహార ప్రవక్తలోంచి పాలూ, వాటిరకాల ఉపాఖ్యానంలోకి వెళ్ళాను. మళ్ళీ విషయానికి వద్దాము కొన్ని పదార్థాలకు పరిమితమైనంత వరకూ అపథ్యాహారం శరీరారోగ్యానికిమంచిదనీకానీపూర్తిగా అనుసరించడానికి ఆ సిద్ధాంతం అనువైనదికాదు అయితే ఎవరి వెర్రి వారికానందం. కొంతవయస్సు మళ్ళిన తర్వాత కొందరికికొన్నిరకాల చాదస్తాలు అంటుకొంటాయి. అటువంటి ప్రత్యేకవ్యక్తులు తమ మార్గంలో కొంత ఆనందం పొందవచ్చు. కాని సాధారణ వ్యక్తులు మామూలుగా నలుగురూ అవలంబించే విధానాలనే అనుసరించడం శ్రేయస్కరం.

ఆహార విధానాల ప్రసక్తివచ్చింది కనక ఇక్కడ ఇంకొక హంగామాన్ని పేర్కొనడం అప్రస్తుతంకాదు. మేము తంజావూరు జైలుకు బదిలీ అయిన తర్వాత అక్కడ ఒక పెద్ద వివాదం చెలరేగింది. గాంధీజీ శిష్యులు శాకాహారులుగా వుండాలా - మాంసాహారం కూడా తీసుకోవచ్చునా? అని తర్జన భర్జన వచ్చింది. స్థూలంగా చెప్పవలసివస్తే శాకాహారం తినని మనిషి వుండడు. మాంసాహారులుకూడా శాకాహారం తింటారు. కేవలం శాకాహారులు మాత్రం మాంసాహారం ముట్టరు. గాంధీజీ అనుయాయులుగావుంటూ అహింసా సిద్ధాంతానికి కట్టుపడి శాంతి సైనికులనివించుకుంటున్న వాళ్ళు మాంసాహారాన్ని పూర్తిగా విసర్జించాలని కొందరు వాదించారు. ఈ వాదనవై పెద్ద సభలు జరిగాయి శాకాహార వాదాన్ని గట్టిగా సమర్థించి నాయకత్వం వహించినవారు సుప్రసిద్ధ సంస్కృత పండితులూ అర్హ విద్యావేత్తలూ అయిన శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు ఆయన నాకు ఇంటర్ మీడియట్‌లో తెలుగులో ట్యూటర్ గా వున్నట్టు గుర్తు ఆయనకా విషయాన్ని గుర్తుచేసి "మాస్టర్ గారూ" అని పిలిచేవాణ్ణి. మాంసాహారం తప్పకాదని శ్రీ మంతెన వెంకటరాజుగారు మొదలైనవారి వాదన. మరికొందరు కూడా మాంసాహారాన్ని సమర్థిస్తూ గాంధీజీకి ఎదురు వంక్తిలోనే ఎవరికి కావలసిన ఆహారం వారు తినేవారు కదా; దీనికంత రాద్ధాంత మెందుకని వాదించేవారు. ఇలాంటి వాదాలకు అంతం వుండడం. తుది నిర్ణయాలంటూ వుండడం అసాధ్యం కాబట్టి ఎంత వాదించినా అంతూ దరీ వుండేదికాదు, ఎవరి వాదన వాళ్ళు వదులుకోనూలేదు ఆహార విధానాన్ని మార్చుకోనూలేదు. ఎవరి పంథాలో వారు వండుకొని ఎవరికి కావలసినది వారు తింటూ వుండేవారు.

ఆవిధంగా భోజన విషయంలోకూడా జైలులో అనంతమైన వైవిధ్యం గోచరించేది. శాకాహారం మాంసాహారం అనే విభేదాలే కాక వాటిలో మళ్ళీ ప్రాంతాల వారీగా విభజన. ఆంధ్రులు తమిళులు కన్నడిగులు మళయాళీలు. ఎవరి వంటశాల వారికి ప్రత్యేకం. ఇవన్నీ చాలవన్నట్లు అపథ్యాహారులు. వాళ్ళొక తెగ, వీటిలో ఎవరితోనూ పొత్తు కలియని ప్రత్యేక మహనీయులు మరికొందరుండేవారు. వారు నలుగురైదుగురుంటే వ్యయంపాకం చేసుకునేవారు. సంఘంలో విభిన్నమనస్తత్వాలు జీవన విధానాలు జైలుగోడల మధ్యకు కూడా వచ్చి కోలాహలం చేసేవి. విభిన్న మానసిక సామాజిక స్థాయిల వాళ్ళు జైలులో ఒకచోటకలిసి జీవించవలసిన అగత్యం ఏర్పడే సరికి వ్యక్తుల నైసర్గిక స్వభావాలు బయటికి రాకతప్పదు. అయితే అందరినీ బంధించే ఆశయాలు అనుభూతులు లక్ష్యాలు కొన్ని వుండేవి కనక బాటి ఫలితంగానే అందరమూ ఒకచోట చేర్చబడ్డాము కనక నిసర్గస్వభావాలు తొంగిచూసినా పొలిపొంగువలె క్షణంపైకి ఉబికినా అవన్నీ చివరకు సర్దుకువేవి. సమస్యలు కెరట్టం తీరాన్ని చేరుకుని చల్లారి తిరోగమించినట్లు చివరకు చప్పబడిపోయేవి.

(ఇంకావుంది)

జంటు పరివర్తన

(శివ పేజీ తరువాయి)

అదే సహనం.... కాదు.... కాదు.... ఓర్పు.

సూర్యుడు పశ్చిమ కొండల్లోకి దారితీస్తున్నాడు విశ్రాంతికొరకు కాబోలు. ఆయన తన కర్తవ్యాన్ని నెరవేర్చి ఏ చీకూ చింతా లేకుండా, అనేక రకాల బాధలతో తీరని సమస్యలతో సతమతమవుతున్న మానవుల్ని వగలల్లా తిరిగాతిలకించి వెళ్తాడుమరీ.. పశ్చిమ కొండల్లోకి

అప్రయత్నంగా వెనక్కు తిరిగాడు భానుమూర్తి. ఆశ్చర్యపోయాడు. భాస్కర్ తన వెనకాలే కొంతదూరంలో దీపు పెట్టి అటుగా తిరిగి, దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు భానుమూర్తి పిలవడంతో భాస్కర్ దగ్గరగావచ్చి అతని ప్రక్కగా కూర్చున్నాడు. ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

* * *

భాస్కర్ కఠిన హృదయుడేఅయినా అతనిలో ఒక గొప్పతనముంది అది ఏమిటంటే భానుమూర్తి ఏదిచెప్తే అది తక్షణమే నిర్వర్తిస్తాడు కానీ అదితనకు చేతకానిదయితే కమేసి చేతయేటట్లు ప్రయత్నిస్తాడు. భానుమూర్తి దయామూర్తి భాస్కర్‌కు భానుమూర్తంటే గౌరవమూ మర్యాద, భక్తి శ్రద్ధలున్నాయి అతడన్నది "తూ, చ" తప్పకుండా ఆచరిస్తాడు భాస్కర్. అయితే తను కొన్ని విషయాలలో అతని మాటవినలేదు.....అందుకు పశ్చాత్తాపపడ్తుంటాడు.

* * *

ఇద్దరూ కూర్చుని ఏదో ఆలోచిస్తుండడంచేత ఇద్దరి మధ్య నిశ్శబ్దం అలముకుంది. ఎవరూ మాట్లాడడం లేదు. భాస్కర్‌కి ఒక వాటి సంఘటన గుర్తుకొచ్చింది.

అప్పుడు కూడా యిక్కడే యిలాగే కూర్చున్నారిద్దరు.

"భాస్కర్, నేనొక్కటడుగుతాను. సూటిగా జవాబు చెప్తావా?" అని ప్రశ్నించాడు భానుమూర్తి.

"ఊ అడుగు"

"అడుగు కాదూ పాఠాశమూ కాదూ! నిజంచెప్పాలి సుమా!" భానుమూర్తి కిలకిల నవ్వుతూ అన్నాడు.

"అలాగే" అన్నాడు తను.

"నీవు ఎవ్వుడూ. ఏదో ఆలోచిస్తున్నట్లు. అగుపడ్తావ్. దానికి గల సరియైన కారణం ఏమిటో తెల్పుకోవచ్చా!" అన్నాడు భానుమూర్తి సూటిగా అతని (భాస్కర్) కళ్ళలోకి చూస్తూ.

"ఎవ్వే! అ లేం లేదు....అహఁ.... ఊ....రికే.... నే...." అన్నాడు తత్తరపాటుతో బిత్తరపోతూ. యిదేమిటి యిలాంటి కఠినప్రశ్న భాను అడుగుతాడని తను కల్లోనైనా ఊహించలేదు.

"భాస్కర్, ఎందుకలా బిత్తరపోతావ్. ఏదో దాస్తున్నట్లు నీముఖం స్పష్టంగా చెబుతుంది. బాధగ్గర దాపరికమెందుకు....బ్రదర్. నీం నాతో చెప్పకూడదా?" అని దీనంగా, జాలిగా భానుమూర్తి అడిగేసరికి చెప్పాలన్పించింది భాస్కర్‌కు.

"భానూ! నిజంగా చెబుతాను, నీకంటే నాకు అప్తులెవ్వరూలేరు. నాకు సరోజతో వివాహం కాకపూర్వం. నేను మెడికల్ కాలేజీలో చదివేప్పుడు, నేను ఒక అమ్మాయిని ప్రేమించాను" అని తడబడుతూ తటపటాయించి మళ్ళీ మొదలెట్టాడు. "ఆ అమ్మాయికూడా నన్ను ఎంతగానో ప్రేమించింది. కానీ, కారణాంతరాలవల్ల, ఆ అమ్మాయికి మరో అబ్బాయితో, నాకు సరోజతో వివాహమయింది. అంత గాఢంగా ప్రేమించుకున్న తర్వాత....." ఆర్తోక్తిలోనే ఆగిపోయాడు భాస్కర్.

"విడిపోవడం కష్టమంటావ్ కదూ". అన్నాడు భానుమూర్తి

"కాదామరి!!" అన్నాడు భాస్కర్.

అందుకొరకేనా, నీవు ఆమెనుగూర్చి ఆలోచిస్తుంటావ్" అని ప్రశ్నించాడు భానుమూర్తి

"ఊఁ అవును."

"నువ్వు ప్రేమించిన అమ్మాయికంటే సరోజ అందగత్తెనా?"

"ఆమె అందంలో వెయ్యోవంతు కూడా పోలదేమో సరోజ" అన్నాడు భాస్కర్.

ఇంతలో నలుమూలల్నుంచీ భయంకరమైన నన్నని చీకట్లు భూమిని తమ బాహువుల్లోకిలాక్కుంటున్నాయి అప్పటికే బాగా చీకటి పడడంచేత, ఆ సంభాషణ అంతటితో ముగించి, ఎవరిళ్ళకు వాళ్ళు బయల్దేరారు. భానుమూర్తి కూడా యింటిదాకా వచ్చి వెళ్లాడు ఆరోజు.

పై సంఘటన యిద్దరి మనసుల్లోనూ తళుక్కుమని మెరిసి మాయమైంది. అక్కడ ఆవరించివున్న నిశ్శబ్దాన్ని సూటిగా చీలుస్తూ, "భాస్కర్! నీవు ప్రేమించానన్నావే, ఒక వ్యక్తిని, ఆమె గూర్చేనా యింకా ఆలోచించేది"? అని ప్రశ్నించాడు భానుమూర్తి.

అదిరిపడ్డాడు భాస్కర్. "ఊఁ.... ఉహూఁ....కాదు....."అన్నాడు తెరుకుగా.

"నా వద్ద దాపరికమెందుకు బ్రదర్. నిజంచెప్పు ఆమె గురించేకదూ నీ ఆలోచన" అని అన్నాడు సూటిగా కళ్ళలోకి చూస్తూ భాను.

"అవును" అన్నాడు భాస్కర్ దొరికిపోయిన దొంగలాగ.

"భాస్కర్, ఆ ఆలోచనే నీ జీవితాన్ని, నీ సంసారాన్ని తుణతుణం కుంగదీస్తుంది ఆమెను నీవు హృదయపూర్వకంగా ప్రేమించావనుకో. నేను కాదనను. కాని విధి నీ మీద కక్షకట్టింది ఆమెతోకాక వేరొకతో నీ వివాహమయ్యింది. నీ బాధ నాకూ తెలుసు. పశ్చాత్తాపంలో నీవొక్కడివేకాదు....భగ్న ప్రేమికుడివి, అనేకు లున్నారు. కానీ అందరూ నీలాగ సంస్కారహీనులై జీవితాల్ని నాశనం చేసుకోవడం లేదు. అభం, శుభం ఎరుగని సరోజను నీవు ఎంత బాధపెడ్తున్నావో....ఒక క్షణం ఆలోచించావా? ఆమె మానసికంగానూ, భౌతికంగానూ ఎంత బాధను అనుభవిస్తుందో నీకేం తెలుసు? సరోజనే నీవు ప్రేమించిన అమ్మాయనుకొని ప్రవర్తిస్తే మీ జీవితం స్వర్గం కాదా? బాగా ఆలోచించుకో. చదువుకున్నవాడివి. మనుషులంతా ఒకే విధంగా వుండరు. పూవుకు కావి ఎలా అవసరమో, కావికి పూవు కూడా అలాగే అవసరం కదా! ఈ రెండింటిలో ఏది లేకపోయినా క్రమవ్యర్థమౌతుంది. మనుషుల స్వభావాలు కూడా అంతే. ఆ స్వభావాల్ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే, ఆనందాన్ని అనుభవించగలం. గుడ్డిగా ప్రవర్తిస్తే, సృష్టికర్తను అవమానించినవాళ్ళమౌతాము. నేను సరోజనుద్దేశించి యీ లెక్చరంతా యిస్తున్నాననుకోకు. నీ సుఖం కోరి యిలా చెపుతున్నాను. నీవు బాగా ఆలోచించుకొని ప్రశ్నేత్తర నిర్ణయానికొస్తే, మీ యిల్లే ఒక స్వర్గమవుతుంది. పమంటావ్" అని ముగించాడు తన దీర్ఘోపన్యాసాన్ని భానుమూర్తి.

భానుమూర్తి చెప్పినమాటలు అతనికాలు నూటికి నూరుపాళ్ళు నిజమనే అన్పించింది. తానెప్పుడుయింతలోతుగా ఆలోచించలేదు. భానుమూర్తికి అనుభవం కాబోలు. భాస్కర్‌లో అమితమైన నూర్పు వచ్చినట్లు కూటుతుంది ఆ ముఖం. అంతలోకల్లోలమూ రంగుల్ని మారుస్తూ బయల్దేరారు యిళ్ళకి.

చీకట్లు దట్టంగా అలుముకుంటున్నాయి. అప్పుడే చీకటిచీల్చుకుంటూ పొర్ణమినాటి నిశిరాజు పైకి వస్తున్నాడు వజ్రాలపోల్చి, మేడమీద దిగులుగాకూర్చొని నిశితంగా కెలరోజుల వంక చూస్తున్న సరోజకు బూట్ల ధ్వని వినబడేసరికి గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఆమె గుండె గోడ గడియారంలోని పెండ్యులమ్‌లాగ టక... టకమంటూ కొట్టుకోసాగింది. బూట్ల ధ్వని మరీదగ్గరగా విన్పిస్తుంది. గుండె జల్లుమంది సరోజకు. ఎలాంటి దెబ్బలకూ, తిట్లకు తాను గురికావలసివస్తుందో. మెల్లిగా లేచి పిట్ట గోడజానుకొని నిశిరాజువైపుకు నిశితంగా చూడసాగింది సరోజ తల్లడిల్లుతున్న, భయంకల్గియున్న హృదయంతో, భాస్కర్ వచ్చాడు మేడ మీద కి వస్తూ వే "సరూ..." అని పిల్చాడులానగా. అతనికి అవసరముంటే అపిలుపు అతనికి పరిపాటే. "ఊఁ" అంది సరోజ వాడిపోయిన ముఖంతో. ఆమె గడ్డాన్ని చూపుడు వ్రేలితో పైకెత్తి, "సరూఁ" అని "నన్ను క్షమిస్తావా?" అన్నాడు కన్నీటితో అర్ధనిమీలిత నేత్రుడై దీనంగా ఆమె ముఖంలోకి చూస్తూ. ఏమిటి యిదికలా లేక నిజమా అన్న సందిగ్ధావస్థలో పడ్డ సరోజ ఐదు నిమిషాలవరకు తేరుకోలేకపోయింది. "ఏం సరూ.. మాటాడవేం. అవున్లే నిన్ను చిత్రహింసచేసిన నన్ను నీవెలా క్షమించగలవు? అన్నాడు భాస్కర్ పశ్చాత్తాపపడుతూ. అతని ముఖంలోకి పరీక్షగా. సూటిగా చూసింది. నిజంగానే తన భర్తలో ఏదో తెలియరాని మార్పు....కాదు....కాదు.... పరివర్తన జరిగింది. అలాగే చూస్తుండిపోయింది. "ఏం సరోజా మాట్లాడవేం" అని భాస్కర్ మళ్ళీ రెట్టించడంతో, "మీరే నన్ను క్షమించాలి నేను ఎప్పటికీ అలా అనుకోను." అంది సరోజ తన సంతోషాన్ని అణచుకుంటూ. "అలా కాదు సరోజా....నువ్వు క్షమించాను అంటేకానీ, నేను ఊరుకోను...." అన్నాడు భాస్కర్ చిన్న పిల్లవాడిలాగ, "అబ్బ! మరీ అంత పేచీపెడ్తే ఎలా చెప్పండి" అంది సరోజ గోముగా. "నువ్వు క్షమించానంటేగాని నేనూరుకోను" అన్నాడు భాస్కర్ పెంకిగా. "అలాగే"నంటూ అతనిమీద వాలిపోయింది. నెలరాజు సిగ్గుపడి మబ్బు తెరలలోకి వెళ్ళిపోయాడు.

అప్పుడే యింటికివేరుకున్న భానుమూర్తి, యింటికి కాళంవేసివుండడం చూసి గతుక్కుమన్నాడు. ఇంతలో పక్కింటి కుర్రాడు వచ్చి కాళం చెవులు, ఒక చిన్న చీటీ యిచ్చి వెళ్లాడు. కాళంతీసి డ్రెస్ ఛేంజి చేసుకొని, ధోవతికట్టుకొని, లైట్ వేశాడు. ఆ చీటీ విప్పి చూశాడు. దాంట్లో ఈవిధంగా వుంది: దానిపై ఎలాంటి సంతోషానా లేదు.

"నేను మహిళామండలికి వెళ్తున్నాను. పక్కింటిబాళ్ళింట్లో కాళంచెవులున్నాయ్. తీసుకొండి. ఎనిమిది గంటలకల్లా వచ్చేస్తాను.-కమల."

మెల్లిగా ముక్కలుచేసి పారేసి, తిథివారి ఓరగావేసి మేడమీదికి వెళ్లాడు. చంద్రుడు పరిపూర్ణమైన వెలుగుతో భూభాగాన్ని పరామర్శిస్తున్నాడు. పిట్టగోడమీద కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తూ నుంచున్నాడు భానుమూర్తి చంద్రునివైపుకుచూస్తూ. ఇంతలో కమల మేడమీదికివచ్చింది. వస్తూనే "ఏమండీ, నన్ను క్షమించరూ" అంటూవచ్చి కాళ్ళమీదపడ్డది.వాట్ .... ఆశ్చర్యంలో తేలిపోయిన భానుమూర్తి ఐదు నిమిషాలవరకు మాట్లాడలేదు. మెల్లిగా ఆమె భుజాలుపట్టుకొని లేపి చూపుడు వ్రేలితో గడ్డాన్ని పైకెత్తి "మనలోమనకి క్షమాపణలేంటికమలా?" అని లాలనగా, ఆమె కన్నీటిని తుడిచాడు భానుమూర్తి. తత్కలితంగా అతని వక్షస్థలం మీద తల అన్చింది కమల. భానుమూర్తికి సంతోషంతో కనులు మూతపడ్డాయి. వెంటనే ఆనందబాష్పాలు రాలాయి.

మరోక్షణంలో అక్కణుంచీ పారిపోయింది కమల. ఆమెను అనుసరించాడు. కమల లేడిపిల్లలా వంటింట్లోకి దారితీసింది. వంటచేయడానికికాళాలు. వంటింటి ముఖం ఎరుగని, కమల వంటింట్లోకి వెళ్ళిందంటే ఆమెలో ఏదో బలమైన పరివర్తన వచ్చి వుండాలి అనుకుంటున్న భానుమూర్తికి అతని కాళ్ళవద్ద ఒక కవరు మెరిసింది. దానిలో ఈవిధంగా వుంది:

కమలకు....

భాస్కర్ దీవించి వ్రాయునది.... మనము ప్రేమించుకున్న మాట వాస్తవమే, కాని కారణాంతరాలవల్ల నాకు సరోజతో, నీకు భానుమూర్తితో వివాహమయ్యింది వివాహమనేది వెయ్యేళ్ళ వంట అని పెద్దలు చెప్తూ వచ్చారు. ఆ విషయం నీక్కూడా తెలిసిపోదు. చదువుకున్నదానివి. నేను నిన్నటివరకు నా భార్య సరోజను ఎన్ని బాధలికూ, కష్టాలకూ గురిచేశానో నాకే తెలీదు. కాని దూరమాలోచించి భానుమూర్తినాలో జీవనత్యాగిని తెలిగించాడు. అతనికి నేనేవిధంగా కృతజ్ఞతలు తెలుపుతోవాలో అర్థం కావడంలేదు. అతడు నీవిషయమై ఎంతబాధపడ్తున్నాడోనాకుబాగా తెలుసు మనం వివాహితులం. జీవితంలో మళ్ళీ కలుసుకోవడానికి వీలుండదు. బాగా ఆలోచించు. భానుమూర్తి మనస్తత్వం, అతని గుణాలు నాకు తెలుసు. అలాంటి భర్త నీకు లభించడమనేది ఎంతో అదృష్టం. అలాంటి సహృదయుని నీవు పాషాణంగా మార్చుకోకుండా, నీ జీవితాన్నిస్వర్గం చేసుకుంటావన్న నమ్మకంతో నీకీ పుత్తరం వ్రాస్తున్నాను. నన్ను ఒక సోదరునిగా భావించుకొని. గత స్మృతులను పూర్తిగా విస్మరించి. మీ జీవిత నౌకకు చుక్కానివై నడిపించగలవన్న నమ్మకం నాలో వుంది. అందుకే ఈ ఉత్తరాన్ని విడమరచి వ్రాస్తున్నాను. యింక సెలవు చెల్లి, భాస్కర్".

ఉత్తరం చదివిన భానుమూర్తి కండ్ల వెంట ఆశ్రువులు పటపటరాలాయి. ప్రత్యుపకారం జాలోటు అని అనుకుని వంటింట్లోకి దారితీశాడు భోజనానికి.

దూర్తుడి కసిఫలితం

చైకిట చెయ్యిజేర్చి సంధ్యా సూర్యుని అరుణకాంతిలో వెలిగిపోతున్న పడమట దిశను తదేకంగా తన్మయతగా చూస్తున్న సుప్రియ "వారింకా రాలేదేమబ్బా! మధ్యాహ్నమొచ్చిన మిత్రుడు వదిలిపెట్టలేదేమో! లేకపోతే ఇంత ఆలస్యం చేళేవారుకాదు అతన్ని తనెక్కడో చూసింది. ఎప్పుడుచూసిందో ఏమోకాని పరిచయమున్నముఖం అనిపించింది. ఏమో ఎక్కడ చూసిందో! నిత్యజీవితంలో ఎందరో పరిచయం అయి కాలగమనంలో విస్మరింపబడవారు. దాని కంత ప్రాముఖ్యమేముంది .... అరె! అతనికాదాలేదే మిటి ఈ రోజు తనెంత సంతోషం ఉత్సాహంగా ఎదురుచూస్తోందో అయినంత ఆలస్యం చేశారేమిటి! తియ్యతియ్యటి మైసూర్ పాక్ నోట కందించి అంతకంటె మధురమైన సంగతి చెవిలో చెప్పాలని ఎంత మురిసిపోతోంది తను ఇలా ఊహించి ఉవ్విళ్ళూరి పోవటమే కాని అయనతో బ్రతిమాలించుకోకుండా చటుక్కున చెప్పెయ్యగలదా? నిగ్గు తన నోటిని విప్పనిస్తుందా? ఎలా చెప్పాలి! మనకు పాపాయి పుట్టబోతోందనా ....

ఎన్. సీతాదేవి

ఊహూఁ మీరు తండ్రి కాబోతున్నారనా? కాదు! అలాకథల్లోలాతను చెప్పలేదు.

"సుప్రియా!"

బయటనుంచి వినిపించిన పిలుపు సుప్రియ మధుర భావనలు చెదరకొట్టింది. భర్తమాటకి సుప్రియ చెంపలు చెంపురంగు నిపులువుకున్నాయి ఆమె ముఖం నవ వధూవిలాసంతో అవ్యక్తమైన ఆనందంతో వెలిగిపోతోంది. లోపలికొచ్చిన భార్యవైపు చిత్రంగా నఖశిఖ పర్యంతం తీక్షణంగాపరికించాడు ప్రభాకరం. భర్త వాలకంగమనించని సుప్రియ చిరునవ్వుతో దగ్గరగా వచ్చి "ఈరోజు ఇంకాలస్యంగా వచ్చారేమిటి?" అంటూ కోటు అందుకోబోయింది.

ప్రభాకరం విసురుగా కోటునియారంగా విసిరి నిన్నటి కళ్ళతో .... "రామం నీకు తెలుసా?" తీవ్రంగా అడిగాడు. భర్త ముఖభంగిమల్ని అప్పటికి పరికించిన సుప్రియ రెండడుగులు వెనక్కివేసి భయంగా "రామంఎవరు?" అంది. "ఎంతవటన!" కసిగా అని- "అదే మధ్యాహ్నాం నాతో వచ్చినతను అతనికి నువ్వు తెలుసునట. నీ నీచవ బ్రతుకూ తెలుసు!"ప్రభాకరం ఇంకేదో అనే లోపలే .... "అవండి మీ ధోరణి ఎవడో వారిన పోయే దానయ్యని ఇంటికి తీసుకొచ్చి వాడెవడో నీకు తెలుసా అంటూపమిటి చెప్పటం. పైగా నా బ్రతుకును ఎంచటమేమిటి? ఆ దౌర్భాగ్యుడెవరో ఏమో?" సుప్రియ కటువుగాఅంది.

ప్రభాకరం ఆవేశంలో ఊగిపోతూ "ఆ దౌర్భాగ్యుడెవరో నే చెప్పనా? నీ చిన్నవాటి ప్రియుడు అఖిల అన్నగారు. రామచంద్ర ఏం? ఇంకా వివరాలు కావాలా?"వ్యంగ్యంగాఅన్నాడు

"ఏవరూ? అఖిల అన్న గారా?" సుప్రియ కంఠం తడబడింది. ప్రభాకరం హేళనగా చూశాడు. భార్యవైపు "నీ బ్రతుకేదో తెలిసింది!" అన్నట్టు.

సుప్రియ బరువుగానిట్టూర్చి"అయితే ఏమంటారు. అఖిల నా క్లాస్‌మేట్. ఆ పరిచయం వల్ల వాళ్ళన్నయ్య ఏదో కొంచెం తెలుసు. అయినా అదీ ఎప్పటి మాట పన్నెండు సంవత్సరాల క్రితం చూశానతన్ని! వాకేం గుర్తిస్తుంది? వణికే గొంతుకతో సుప్రియ చెప్పింది.

"....ఏమనాలి! నీ నటనంతా తెలుసుకున్నానంటున్నాను. ఇంకొక క్షణం ఇక్కడుండటానికి వీల్లేదు అంటున్నాను." ప్రభాకరం గర్జించాడు.... "ఏమిటీ!" సు